# విలువ

చందు సుబ్బారావు

పరీక్షలు జరుగుతున్నాయి

ముక్కు పచ్చలారని పిల్లలూ, పిల్లల తల్లులూ, తండ్రులూ—

రిటైర్ కానున్న తాతయ్యలూ, అమ్మమ్మలూ—

ఎద్దుపట్టెడలాంటి బెల్టూ, ఎడాపెడా పెరిగిన జుట్టూ, ఏ ఖూనీ కేసులోనో ఇరుక్కుని 'బెయిలు'మీద వచ్చి రాస్తున్నాడేమో ననిపించే 'పెద్దన్నయ్య'లూ-ఆడుకుంటానికి జేబులో అచ్చంగిల్లాలు తెచ్చుకున్నదేమో ననిపిస్తున్న చిట్టిచెల్లెళ్ళూ— మధ్యమధ్యలో పిప్పరమెంట్లు తింటున్న చిన్ని తమ్ముళ్ళూ—

అరగంటలో అయిదుసార్లు 'ఒకటి'కి పోయొస్తాననే బాబులూ—

ఆ బాబుల్తో కూర్చుని రాయటానికి సిగ్గుపడుతూ, బ్రతుకు వలలో చిక్కుపోయినట్లున్న బాబాయిలూ—

అంతా ఒకే హాలులో ఒకె పరీక్ష రాస్తున్నారు।

ఇలాంటి వింత సన్నివేశాన్ని సృష్టించగల ఏకైక పరీక్ష-మెట్రిక్-రాస్తున్నారు।

పదిమంది పంతుళ్ళం కాపలా కాస్తున్నాం।

హత్యచేయబడ్డ శవంచుట్టూ తిరుగుతున్న పోలీసుల్లా—

గాలంవేసి చేపకోసం చూస్తున్న వేటకాని కన్నుల్లా—

జరగపోయే 'అన్యాయం'కోసం కాచుక్కూచున్న కాటికాపరుల్లా — కాపలా కాస్తున్నాం। కాపీలు జరక్కుండా కాపలా కాస్తున్నాం।

ఒకవేళ వాళ్ళంతా బాధ్యతగల భారత పౌరులై, కాపలాలు, అవసరం లేని స్వచ్ఛంద విద్యార్థులైతేనో!

అయితే అయితే ఎలా అవుతుంది? ఇదేం ఆలోచన। వాళ్ళు తప్పులు చేస్తారు—'స్లిప్పు'లు తెస్తారు పుస్తకాలు పొట్టల్లో పెట్టుకొస్తారు సమాచారం జాకెట్లలో దాచుకొస్తారు। అంతా అవినీతి-నేరం-మోసం-అక్రమం—।

అందుకని కాపలా తప్పదు

మొన్న మాతమ్ముడు కాపీ రాయలేదూ-అల్లప్పుడు మీ చెల్లి దొరికిపోలేదూ— వాళ్ళు మనవాళ్ళేగాదూ — రేపు వాళ్ళే మనంకాదూ । ఎందుక్కాదు?

అయినా కాపలా—కాపలా—తప్పదు గొంగట్లో వెంట్రుకలు ఏరక తప్పదు స్టీలు పళ్ళేలు కాదు—వెధవది మట్టిమూకుళ్ళు కూడా లేని ప్రపంచం।

ఈ అతుకుల బొంత ధరించక తప్పదు।

ఈ గతుకుల త్రోవనో బండి నెట్టెయ్యక తప్పదు।

* * *

కాపీలు ఎక్కువ జరిగిపోతున్నాయ్ కాలేజీ పరువుపోతుందని కంగారుపడ్డారు

ప్రిన్సిపాల్ గారు!

ముఖం త్రిప్పితే బయటకు పంపించేయండన్నారు!

'కాగితం' దొరికితే నాకు కబురు చెయ్యండి—వెధవల్ని రెండేళ్లు డిబార్ చేస్తానన్నారు! అలాగే చేస్తున్నారు!

'రౌడీ మూకలు, రాళ్లు మోసుకునే కుంకలు పరీక్షలకు సిద్ధం—వీళ్ళ తాతెవడన్నా పుస్తకాలిస్తే రాసుకుని దేశాన్నుద్ధరిస్తారు పాపం!' విసుక్కున్నాడు ప్రిన్సిపాల్!

కాపలాదారులమైన మాకు కఠినమైన ఆదేశాలిచ్చాడు!


'కనబడితే కాల్చిపారేయండి' అనే తీరులో

అస్తవ్యస్తమైన జీవితంలో నుండొచ్చినవాళ్లు—వాళ్లు అమాయకులు కావచ్చు—కాకపోవచ్చు—

"పాలల్లో నీళ్లు కలుపుతున్నారు. డబ్బిస్తే సీట్లిస్తున్నారు కులం పేరుతో ఓట్లడుగుతున్నారు పదవికెక్కి కోట్లు లాగుతున్నారు పరీక్షలో కాపీ చేస్తే తప్పా ' అనుకునే వాళ్ళు కావొచ్చు—

'ఇది ప్యాసయిపోతే రిటైరయ్యే ముందు ప్రమోషనొస్తుంది—పెన్షన్ పది రూపాయలు పెరుగుతుంది' అనుకునే వాళ్లు కావొచ్చు—

'మున్సిపల్ డిస్పెన్సరీ'లో'ఆయా'గా పని చేస్తున్న ఆవిడ నలభై ఏళ్ళ జీవితంలో విసిగి ఇకనైనా కుర్చీమీద కూర్చొని మందులిచ్చే మహద్భాగ్యం అబ్బుతుందని' ఆశించి ఉండవచ్చు




ఆదేశాలు తూచ తప్ప కుండా అమలు జరుగు తున్నాయి

'రోడ్డుమీద ఎన్ని నేరాలు పట్టుకున్నా ఈఒక్కసారి నన్ను కాపలాదారులు పట్టుకోకుండా ఉంటే

## 'స్పర్శ'

అక్కడ—
చెమటోడుస్తూ
హృదయాల విత్తుల్ని
'తూర్పార' పడుతున్న 'మార్పు జీవి'!
పిచ్చివాడా!
గాల్లేనపుడు 'తూర్పార'పట్టిఏంలాభం?
రుయ్యి మంటూ
ప్రభంజనంలా—
'స్లో' సైక్లోన్‌లా—
గాలి పెడితేనేగదా,
తాలు కొట్టుకుపోయేది—

## ఆత్మకథ

ప్రకృతిలోంచే పుడుతుంది!
ప్రకృతి ఒడిలోనే ఎదుగుతుంది
ప్రకృతి బతుకుకోసమే బతుకుతుంది
? ?
గాలి!!
నేనూ అంతే —
జనం గుండెల్లోంచి పుడతాను
జనం ఒడిలోనే ఎదుగుతాను
జనం బతుకోక్కసమే
నాబతుకూ ఒలకబోస్తాను!!
? ?
నేను కవితని!

—నందిని సిధారెడ్డి.

హెడ్ కానిస్టేబులు అయిపోతాననుకునే' మామూలు కానిస్టేబులు కావొచ్చు

'నాన్న అనారోగ్యం అమ్మ కాలం చేసింది చెల్లి పెళ్ళిచేసుకోకుండా కాపరం పెట్టింది. తమ్ముడు కుంటివాడు. భార్య అర్భకురాలు పుట్టబోయే పిల్ల పుడుతుందో లేదో తెలియదు ఈ పరీక్ష ప్యాసయితే అప్పర్ డివిజన్ క్లార్కునవుదామనుకునే' లోయర్ డివిజన్ గుమాస్తా కావొచ్చు!

'బడుద్ధాయిలా తిరిగి. ప్యాసయి. కాలేజీలో చేరి పచ్చఓణీ అమ్మాయి జడ లాగుదామనుకున్న' కుర్రవాడు కాపీరాసి ప్యాసవటం అవసరం అని భావించవచ్చు

అశాంతులంతా-అనేకులింకా

రెండోపరీక్ష రోజున రెండేళ్ళు డిబార్ చెయ్యబడ్డారు!

మూడోపరీక్ష రాయకుండా నిషేధించబడ్డారు!

* * *

జీవితం అవసరాల్ని తప్ప పాఠాల్ని నేర్పదు'


మహాభారతకాలం నుండీ మనిషికి అహంకారం ఉంటూనే ఉంది!

రామాయణం నాటి నుండీ కైకేయిలుంటూనే ఉన్నారు! పశ్చాత్తాపాలవల్ల పాపాలు తగ్గితే, ఈ లోకంలో పరీక్షలూ చదువులూ ఉండకపోను!

మూడోరోజు కావలా పగడ్బందీగా జరిగిపోతుంది అవులిస్తే నోట్లో 'స్లిప్పు'ల కోసం వెతుకుతున్నాం!

లావుపాటి మీసాల్తో, ముఖంపై కత్తిగాటుతో పట్టుకుంటే కత్తితో పొడుస్తాదేమోననిపించే 'కుర్రాడు' ఏమిటో గెలుకుతున్నాడు గేలవేంసాను! అదే బెంచీపై

జ్యోతి కథకార్టూన్ విలువ




ప్రక్కనో అమ్మాయి నల్లగావుంది కొంచెం పళ్ళెత్తు పన్నెండేళ్ళుంటాయి బాగానే రాస్తున్నట్లుంది ఆ అమ్మాయి చూపించటం లేదని 'కత్తిగాటు' కుర్రాడు అసహనం 'ఫీ'లవుతున్నట్లున్నాడు

ఒకసారి 'బయట'కన్నాడు।

ఒకసారి మంచీళ్ళన్నాడు

ఒకసారి ముగ్గురు కాపలాదారుల్ని పిలిచి రాస్తున్న బల్లలో నల్లులున్నాయి చూడమన్నాడు

ఆ వెధవ్వేషాలన్నీ రాయలేకో, కొంత సానుభూతికొట్టి కాపీ దట్టించేయాలనో తెలియటంలేదు

స్లిప్పులేమీ దొరకటం లేదు

"నల్లులుంటే మేం చేయగలిగిందేం లేదు-రాయి బాబూ" అన్నాం

మిగతా ఇద్దరు కాపలావారులూ నవ్వుకుని మరోచోటకు వెళ్ళిపోయారు

"చూ. డ బ్బా య్, ప్రక్కన ఆ అమ్మాయి రాసుకోవటంలా - పేచీపెట్టక రాసుకో" అన్నాను

కుర్రాడు వెటకారంగా నవ్వి

"చేతిరుమాలులో స్లిప్పు పెట్టుకుని నేనూ రాయగలను" అన్నాడు ఆ అమ్మాయిని మింగేసేలా చూస్తూ।

హఠాత్తుగా తలెత్తి చూపింది ఆ అమ్మాయి।

త్రాచుపాముని చూసిన కప్పపిల్లలా- ఎలుగుగొడ్డు గుహలో చొరబడిన పసిపాపలా—

వెర్రిగా-వెకిలిగా-భయంగా-చూపింది।


చావు ముందువచ్చే చివరి వెక్కిళ్ళలా "కాదండి-లేదండి-" అంది।

మూడ్రోజుల్నాడు అన్నం తిన్నట్లున్న ముఖం—

వారం రోజుల్నాడు ఉతికినట్లున్న 'చీటీ' బట్టలు-నూనె రాసీ రాయని తల। ఎందుకోసమో తెలియని రెండు జడలు-।

## జ్యోతి కథకార్టూన్

## విలువ




అంటుకుంటే వాసన కొడుతుందేమో ననిపించే 'భయంకర'మైన చేతిరుమాలు।

ఒక్కొక్కడుగూ ముందుకువేసాను

ఆ పిల్ల కళ్ళనుండి నీళ్ళు మొదలయ్యాయి।

చేతిరుమాలు విదిలించాను।

ఆ అమ్మాయి 'గుండె' జారిపడింది-

"మాస్టారండీ దణ్ణం పెడతానండీ"

"గుండెతోపాటు ఓ అయిదు రూపాయలనోటు జారిపడింది।"

"గుండె"లో ఏముందో చదువుతున్నాను।

వెక్కిళ్ళతో ఏడుపు।

"మాస్టారండీ వదిలిపెట్టండి ఈ అయిదురూపాయలు తీసుకుని వదిలిపెట్టండి"

రక్కున తలెత్తి చూసాను।

అయిదురూపాయలు। జీవితం-కాపీ-జీవితానికి కాపీ। అభంశుభం తెలియని పిల్ల జీవితాన్ని కాపీ చేయబోతుంది।

చదువు నేర్పలేదు బ్రతుకు. బ్రతకటం నేర్పుతుంది బ్రతుకు కుంటివాని నడకలా అంధుని నిరంతర అన్వేషణలా-మూగవాని సంభాషణలా—

ప్రయత్నం-ఆవేదన-కృషి-అనుక్షణం సాధన ఎందులో దేని విలువెంతో-ఏం తెలుస్తుంది। చీకట్లో నల్లపూసలరంగు ఎలా తెలుస్తుంది ?

"క్షమించు చెల్లీ. ధర్మాన్ని రక్షించేందుకు. న్యాయసూత్రాన్ని కాపాడేందుకు. వృత్తి ధర్మం నిర్వర్తించేందుకు ఈ ఉరిత్రాడు నీకు తగిలిస్తున్నాను ఇందులో నా తప్పేంలేదు"

చెక్క లాగ బడింది □